నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 23 నవంబర్ 2024 13 పేజీలు

# విద్యార్థులకు బోరు నీరే త్రాగునీరు

## - ఆర్డీఓకి ఫిల్టర్ నీళ్లిచ్చి కళ్లుగప్పారు

## - కస్తూర్బాలో సమస్యే లేదన్నట్లు వివరణ



**సూర్య మల్లాపూర్**

విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకే పాఠశాలల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధీకరణ త్రాగునీరు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం విధితమే..కాని మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గత కొన్ని నెలలుగా విద్యార్థులకు బోరు నీరే త్రాగు



నీరుగా మారింది. అయితే వున్నట్టుండి జిల్లా కలెక్టర్ ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపిడివోలను మండలంలోని ఆయా హాస్టల్, పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని శుక్రవారం ఆదేశించారు. ఈ మేరకు హుటాహుటిన మెట్‌పల్లి ఆర్డివొ శ్రీనివాస్, మల్లాపూర్ తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపిడివొ జగదీష్ లు స్థానిక కస్తూర్బా గాందీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.. విద్యార్థులకు సకల వసతులు కల్పిస్తున్నారా అని పరిశీలించారు. సమస్యలు ఏమిలేవ్ అన్ని వసతులు క్రమంగానె కల్పిస్తున్నామని ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు. అనంతరం విద్యార్థులతో పాటు అధికారులు కూడా భోజనం చేయడానికి కూర్చున్నారు. ఇంతవరకు (మిగతా 2లో)

# మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఎలబాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ(మిగతా 2లో)



# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయంలో దీపాలు వెలిగించి, స్వామివారిని (మిగతా 2లో)



## విద్యార్థులకు రుచికరమైన

# భోజనం అందించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి** 2లో



# మంచి నీటి పైపు లైన్ లీకేజికి మరమ్మతు



### వృధాగా నీరు...ఆపేది ఎవరు

కరీంనగర్ గోదాం గడ్డ లోని వాటర్ ట్యాంక్ దగ్గర పైప్ లీకేజితో వృధాగా నీరు పోతుంది.దీనితో రోడ్డు మొత్తం నీటితో నిండిపోయింది.అధికారులు మరమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- రంజిత్ కుమార్... సూర్య ఫోటో గ్రాఫర్

కరీంనగర్ పట్టణంలోని గోదాంగడ్డ రోడ్డులో పోలీస్ క్వాటర్స్ వద్ద రిజర్వాయర్ పరిధిలో గల రెండు చోట్ల మంచి నీటి పైపు లైన్ లీకేజి ఏర్పడి ప్రజలకు సమస్యగా మారింది. లీకేజీ వల్ల మంచి నీరు వృధాగా పోతుండటంతో లీకేజీని అరికట్టాలని సూర్య దిన పత్రికలో రాసిన కథనానికి స్పందించిన నగరపాలక సంస్థ లీకేజీ మరమ్మతు పనులు చేపట్టారు.

- రంజిత్ ... సూర్య ఫోటో గ్రాఫర్

**సూర్య ఎఫెక్ట్**



## అక్రమ ఇసుక

# రవాణాపై ఉక్కుపాదం

## - అక్రమ ఇసుక తరలిస్తున్న 149 వాహనాల పట్టివేత

## - 25 లక్షల 99 వేల జరిమానా వసూలు

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి.**



అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు .పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లును (మిగతా 2లో)

# మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని, మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. జిల్లాలో విస్తృతంగా శుక్రవారం సభకు శ్రీకారం చుట్టామని, అంగన్ వాడి కేంద్రాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్కారు ఆధునిక సదుపాయాలు కల్పిస్తోందని, ప్రైవేట్ కు ధీటుగా పనిచేస్తున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ కు వెళ్లి డబ్బు వృథా చేసుకోవద్దని అన్నారు. స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల అనారోగ్యానికి గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిడ్డబ్బుక్ సరస్వతి, మండల ప్రత్యేక అధికారి సిపిఓ కొమురయ్య, ఆర్డీవో రమేష్ బాబు, డిఎంఅండ్ హెచ్ఓ వెంకట రమణ, అడిషనల్ డిఆర్డీఓ సునీత, సిడిపిఓ సుగుణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చంద్రశేఖర్, ఎంపీడీవో మెరుగు శ్రీధర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ సురేందర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్యామల, మండల సూపరిండెంట్ శ్రీధర్, ఏపీవో గట్టు స్వామి, ఏపిఎం కొమురయ్య, ఈసీ బొట్ల రాజ్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి ఏవో గణేష్, డాక్టర్ ప్రిన్సిల్ల, పంచాయతీ కార్యదర్శి ఐలోని, టిపి బిక్షపతి, ఏఎన్ఎం లు, అంగన్ వాడి టీచర్స్ ఇందిరా, పద్మ, గాయత్రి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆయాలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు హాజరై విజయవంతం చేశారు.

# ప్రాజెక్టులో భూములను నష్టపోయే ప్రతి రైతును ఆదుకుంటాం

**- ప్రతి నెల 22న ఎన్నో నిరసన కార్యక్రమాలు చేశాం. - అదే 22న పనులకు శంకుస్థాపన చేస్తున్నాం**

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం పనుల్లో భూములు నష్టపోతున్న రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పనుల కు శంకుస్థాపన చేసిన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మేము ప్రతిపక్షంలో ఉండి ప్రతి నెల 22న వివిధ రకాల నిరసనలు చేపట్టాం. అదే 22 తారీఖున ప్రాజెక్టు పనుల కు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. మేము రైతుల కోసం అనేక ఆందోళనలు చేశామని దానితో ప్రగతి భవన్ గేట్లు తెరుచుకున్నాయని అన్నారు .ఆనాడు రూ 204 కోట్లతో భూమి పూజ చేసి 204 మంది పోలీసు లతో మమ్మల్ని,మా కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడే అరెస్టు చేసి నిర్బంధించిన, వాటిని దాటుకుంటూ మా కాంగ్రెస్ జెండా ను ప్రాజెక్టు వద్ద ఎగరవేశామని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ హోదా లో మాట ఇచ్చి ముఖ్యమంత్రి అయి మాట నిలబెట్టున్నాడని



తెలిపారు. పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో తట్టెడు మట్టి తీయలేదని ఎద్దేవా చేశారు. పెద్దలు జీవన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అద్దూరి లక్ష్మణ్ కుమార్ వంటి ఎందరో నేతలతో సూరమ్మ ప్రాజెక్టు వద్ద ఆందోళనలు చేశామని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కుడి ఎడమ కాలువ నిర్మాణానికి భూ సేకరణ నిమిత్తం రూ కోట్ల ను జిల్లా కలెక్టర్ ఖాతా లో జమ చేయడం జరిగిందని అన్నారు. మీరు ఇచ్చిన ఈ పదవిని ప్రజాసేవకై ఉపయోగిస్తున్నానని ఎప్పటికీ మీకు రుణపడి ఉంటానాని అన్నారు. వర్ష కాలంలో మోడల్ స్కూల్ కు విద్యార్థులు బురద లో వెళ్ళేవారని ఆ రోడ్డు కు రూ: కోటి మువ్వయి లక్షలు మంజూరు చేశామని చెప్పారు.రాజకీయాలకతీతంగా మన ప్రాంతం ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి వో జీవకర్ రెడ్డి, ఈ ఈ తిరుపతి రావ్,తహశీల్దారు వినోద్ కుమార్, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కథలాపూర్, భీ మారం, మేడిపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెడ గంగాధర్, వేగ్నారపు శ్రీహరి,గోపిడి ధనంజయ రెడ్డి, బైర దేవ్ యాదవ్, దేవారెడ్డి,పులి హరి ప్రసాద్, పూంద్ర నారాయణ రెడ్డి, గడీల గంగ ప్రసాద్,వేలిచాల సత్యనారాయణ, బజాజ్ మహేష్, జవ్వాజి రవి, ఆదిరెడ్డి, మార్గం రాజేశం, గుమ్మ పురం తుక్కన్న, వాకిటి రాజ రెడ్డి, స్వామి రెడ్డి , గడ్డం చిన్న రెడ్డి తదితరులు ఉన్నారు.

# ర్యాగింగ్ వద్దు - సే నో టు ర్యాగింగ్

**- గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**- ఉత్తమ డాక్టర్లుగా ఎదగండి - వైద్య విద్యార్థుల తో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ర్యాగింగ్ వద్దు - సే నోటు ర్యాగింగ్ అని నినాదంతో విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లా విద్యను అభ్యసించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వైద్య విద్యార్థులకు సూచించారు. జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తోటి



విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్షణం కాదు అని తెలిపినారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినిలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలవుతామని అన్నారు. మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ కు ఫిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని వీటిపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ప్రిన్సిపాల్ సయ్యద్ సైపుల్లా ఖాద్రి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

కొలిచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఎప్పటికప్పుడు అధికారులను దేశానిర్దేశం చేస్తూ దేవాలయ ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షించారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం నేరెళ్ల లోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు.అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు,పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు.పలు కూరగాయలు,పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కలెక్టర్ తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.వారి సందేహాలు నివృత్తి చేశారు. నర్సింహులపల్లి,తంగళ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు.ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్,ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు.స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి,విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు.ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు. ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎంపిడివో కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లను పరిశీలించారు. అనంతరం డాటా ఎంట్రీ తప్పులు లేకుండా పకడ్బందీగా ఎంటర్ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే టెక్నికల్ టీం దృష్టికి తీసుకెళ్లాలి తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన, డిపిఒ, రఘువరన్, ఎంపీడీవో , మండల సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

**- రెండు లారీలు ఎదురెదురుగా ఢీ**

**సూర్య మల్యాల..**



కొండగట్టు కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై తెల్లవారుజామున రెండు లారీలు ఎదురుగా ఢీకొన్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కరీంనగర్ వైపు వెళ్తున్న మార్బల్ లోడుతో ఉన్న లారీకరీంనగర్ నుండి వైపు వస్తున్న పత్తిలోడుతో ఉన్న లారీ కొండగట్టులు ఎదురుగా ఢీకొనడంతో రెండు లారీలు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యాయి స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్ని మాపక సిబ్బందితో కలిసి లారి క్యాబిన్ లో ఇరుకుపోయిన ఇద్దరు వ్యక్తులను జెసిపి సహాయంతో బయటకు తీశారు వీరయ్య దేవీలాల్ తీవ్ర గాయాలు అయ్యాయి వారిని చికిత్స నిమిత్తం అంబులెన్సులో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాడ మాడుతున్నదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గురుకులాలను నరక కుపంల మార్చుతూ విద్యార్థుల ప్రాణాలతో చేలగాటమాడు తుందన్నారు. ప్రభుత్వ గురుకు లాల లేక ప్రాణాలు తీసే విషవలయాలు గాను, విద్యార్థులకు వడ్డించే ఆహారంలో పురుగులతో కూడిన భోజనం వల్ల ఫుడ్ పాయిజనై అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని తెలిపారు.రాష్ట్రంలోని గురుకుల,ప్రభుత్వ పాఠశాలలో ఏం జరుగుతుం దో తెలియని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని, పాఠాలు నేర్చుకోవడానికి కంటే ప్రాణాలతో బయటపడడమే అన్న విధంగా తెలంగాణలోని విద్యావ్యవస్థ తయారయిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖను అంటిపెట్టుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇప్పటికైనా అధికారులతో చర్చించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పక్షాన రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొడం వెంకటేష్, ఒగ్గు అరవింద్, అనిల్ గౌడ్, మూడ సాయి, కోడి రోహిత్, శ్యామల శ్రీకాంత్, వెలు మల శ్రీనివాస్, కొండి నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

**- ఈఓ కె వినోద్ రెడ్డి**

**సూర్య వేములవాడ**



రాజన్న ఆలయం లో రికార్డు అసిస్టె ంట్‌లుగా పనిచే యున్న పోతారం శ్రీనివాస్, వై శివ కుమార్, నీలి సుశీల్ కుమార్, తాళ్లపల్లి అజయ్ కుమార్‌లకు ఖాళీగా అయిన జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకురాలు పూజిత, సీనియర్ అసిస్టెం ట్ పురాణం వంశీ మోహన్‌లు ఉన్నారు.

## మాల-మాల ఉప కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



మాల, మాల ఉప కులాల ఆత్మగౌరవసభను శనివారం విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి మాలల ఆత్మ గౌరవ సభ కర పత్రాలను ఆవిష్కరించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి పంక్షన్ హాలులో జరిగే సభకు జిల్లాలోని మాలలు మాలల ఉపకులాలకు చెందిన వారు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షుడు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పట్టణ అధ్యక్షుడు జంగా రాజేష్ పాల్గొన్నారు.

## ధర్మారం ఊర చెరువు తూము లీకేజీ

**- వృధాగా పోతున్న నీరు**

**- అధికారుల నిర్లక్ష్యం రైతులకు తప్పని పాట్లు**

**సూర్య కోనరావుపేట**





కోనరావుపేట మండలం ధర్మారం ఊర చెరువు తూము లీకేజీ తో నీరంతా వృధాగా పోతున్నా నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. గత కొన్ని నెలలుగా చెరువు తూము నుండి భారీగా నీరు వృధాగా పోతున్న సంబంధిత అధికారులకు విన్నవిం చిన సరైన మరమ్మత్తులు చేపట్టకపోవడంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊర చెరువు గ్రామం లో 160 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుందని, ఈ సారి వర్షాలు కురిసి చెరువు జలకలను సంతరించుకున్న తూము లీకేజీ తో చెరువులోని నీళ్లన్నీ ఖాళీ అవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కసారి చెరువు నిండితే రెండేళ్ల వరకు భూగర్భ జలాలతో బావుల్లో నీటి గోస ఉండదన్నారు.తూము లీకేజీ తో పంటలను కోసేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అలాగే మత్స్యకారులు చెరువులో వేసుకున్న చేపలు కొట్టుకుపోయి ఉపాధి కోల్పో తున్నామని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల భూమలింగం అన్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు చెరువు తూము లీకేజీ కాకుం డా వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## డిఈఓను విధుల నుంచి తొలగించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాజన్న సిరిసిల్ల డిఇఓను సస్పెండ్ చేయాలని ఏబీవీపీ తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న డిఈఓ వెంటనే సస్పెండ్ చేస్తూ క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. వీర్నపల్లి మండలంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన ఉద్యోగి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం వలన రుద్రంగి కేజీబీవీలో సీఆర్పీగా విధులు నిర్వర్తించాలని గత నెలలో డీఈవో ఉత్తర్వులు జారీచేశారు. పక్షం రోజులు గడవక ముందే తిరిగి బోయినపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తూ గత నెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పారని పోస్టింగ్ ఇవ్వడం దేనికి సంకేతమని విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా విద్యాశాఖలో చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్న డిఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు,పట్టణ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్, రామ్ చరణ్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక

**- అధ్యక్షులుగా రోండి రాజు, ఉపాధ్యక్షులుగా కనికరపు రాకేష్**

**సూర్య వేములవాడ**





వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రోండి రాజు, వైస్ చైర్మన్‌గా కనికరపు రాకేష్ నియమకమయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యత లను సక్రమంగా నిర్వహిస్తామని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా మని పేర్కొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా మల్లారపు అరుణ్ కుమార్

**- సిపిఎం 3వ జిల్లా మహాసభల్లో ఎన్నిక**

**- హర్షం వ్యక్తం చేసిన సిపిఎం మండల కమిటీ**

**సూర్య వీర్నపల్లి**



భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) రాజన్న సిరిసిల్లా జిల్లా 3వ మహా సభల్లో వీర్నపల్లి మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్ ఎన్నికై రూమల్లారపు అరుణ్ కుమార్ ఎన్నిక పట్ల సిపిఎం మండల కమిటీ హార్షం వ్యక్తం చేస్తూ విప్లవఅభినందనలు తెలియజేశారు. గతం 15 సంవత్సరాలనుండి నమ్ముకున్నా సిద్ధాంతం కోసం నిలబడ్డాడని,మండలంలో కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నరాని అన్నారు. పోడు భూముల పోరాటంలో అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసిన కోర్టులా చుట్టూ తిప్పిన పోడు భూములు పోరాటంలో నిలబడి పోరాటం చేస్తున్నా రని అన్నారు, ఇల్లు లేని నిరుపేదలను ఇల్లు ఇవ్వాలని పోరాటం చేశాడని గుర్తు చేశారు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడాని అన్నారు. మండలములో పేద ప్రజాల కోసం జిల్లా మహాసభల్లో నిర్ణయయించిన తీర్మానలపై ఉద్యమం చేస్తామని సిపిఎం మండలం కమిటి తరుపున తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా అరుణ్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్, రాజేల్లయ్య,మనోజ్ కుమార్, రాజు, దేవయ్య, రాజాం తదితరులు పాల్గొన్నారు.

## బీడీ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**



బీడీ మహా సభ కర పత్రంను శుక్రవారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అధ్య వేణు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, బీడీ సంఘం జిల్లా నాయకురాలు కెవి అనసూర్య,ధర గంగవ్వ, ఎస్.కె రేష్మ, శోభ్యా, సామేనా, రాధిక, సుల్తానా ఆపియా పాల్గొన్నారు.

## సిగరెట్ తాగొద్దన్నందుకు ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట**



సిగరెట్ తాగొద్దని తల్లిదండ్రులు మందలించినందుకు పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండ లం సుద్దాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన అలువాల శ్రీనివాస్, అంజవ్వ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా చిన్న కుమారుడు అలువాల వెంక టేష్ (16) స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా డు. గత కొన్ని రోజుల క్రితం వెంకటేష్ సిగరెట్ తాగుతున్నాడని తల్లిదం డ్రులు మందలించగా గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించా డు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. దీంతో అప్పటినుండి వెంకటేష్ తల్లిదండ్రులతో, స్నేహితులతో సరిగా మాట్లాడకుండా దిగాలుగా ఉంటున్నాడు. అదే విషయం మనసులో పెట్టుకొని గురువారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్‌గా తాళ్లపల్లి ప్రభాకర్ తో పాటు పాలక వర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్ శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.నూతన పాలకవర్గం2026 వరకు కొనసాగనుంది.పాలక వర్గ సభ్యులుగా మందాల లింబయ్య, వెంగలి వెంకటేశ్వర్లు, సాసల మల్లేశం, అప్పాల నాగభూషణం, ఇస్లావత్ వాల్యా, గొట్టి పర్తి లత, మహమ్మద్ అజీజ్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాకల ప్రభాకర్, నాయిని ప్రభాకర్, ఉప్పాల రాజేందర్, బాశెట్టి నాగరాజు, సంకినేని రామ్మో హన్ రావు, (ప్యాక్స్ చైర్మన్ కొలనూర్)స్పెషల్ ఆఫీసర్ నిజామాబాద్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నియమితులయ్యారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## - కలెక్టర్, డీఈవోలకు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు శుక్రవారం కలెక్టర్, డీఈఓల కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైం స్కేల్ కల్పిస్తూ టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలని, రెగ్యులరైజ్ అయ్యేంతవరకు ఆటో రెన్యువల్ చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానం తొలగించి, పిటిఐ లను అందరితోపాటు రి ఎంగేజ్ చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని అన్నారు. విద్యా శాఖలో అనుబంధంగా నడుస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షలో దాదాపుగా 19600 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ కేటగిరీలలో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ విధానాన్ని నిరసిస్తూ ఎన్నో కార్యక్రమాలు గతంలో చేపట్టడం జరిగిందని అన్నారు. హన్మకొండలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక నిరసన శిబిరానికి అప్పటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో ఏనుముల రేవంత్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసి, ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో మీ సంఘ నాయకులను పిలిపించి మాట్లాడి మీ డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం దాని ఊసే లేదు, పోగా టెర్మినేషన్ పేరుతో 3-4 రోజులు తొలగిస్తూ మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తూ, ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వాపోయారు. మా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల్లో పరిష్కరించక పోతే నిరవధిక సమ్మె కు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జాక్ ప్రెసిడెంట్ తిప్పని తిరుపతి, సిఆర్పి సంఘం అధ్యక్షులు కుంభాల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, జాక్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, మెసెంజర్ విభాగం నుండి సంపత్, రాజ్ కుమార్, సి సి ఓ నుండి రహీం పిటిఐ జిల్లా అధ్యక్షులు రమేష్ కేజీబీవీ సంబంధించి కొల్లూరి సంధ్యారాణి కాసర్ల రమణ యుఆర్ఎస్ విభాగం నుండి సతీష్ శ్రీకాంత్ డిపిఓ నుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు, డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ మరియు ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెండెంట్, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి ,డాక్టర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మంథని మత్స్యకారుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తాం

## - హామీ ఇచ్చిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్‌లోని బోయన్ పేట ప్రాంతానికి సంబంధించిన మత్స్యకారుల పలు సమస్యల విషయమై హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబుని కలిసి పారిశ్రామికంగా మత్స్యకారులకు కావలసిన సదుపాయాలు వాటితోపాటు చేప పిల్లలు సరైన సమయంలో అందేలాగా, లేనియెడల నగదు బదిలీ కార్యక్రమం చేపట్టే విధంగా చేయాలని అత్యధికంగా గోదావరి నది పరివాహక ప్రాంతం ఉన్న మంథని నియోజకవర్గం లో చేపల పెంపకం మరియు చేపల ఆధారిత పరిశ్రమల విషయమై ఆలోచించాలని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ క్రాంతి తో మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు విన్నవించారు. ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించి, తప్పకుండా మంథని నియోజకవర్గంలో మత్స్య పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయం చేస్తూ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గా పార్టీలకు అతీతంగా చేస్తున్న సేవల విషయమై మంత్రి శ్రీధర్ బాబు క్రాంతిని అభినందిస్తూ, మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే దిశగా ఇంకా బలంగా తయారు కావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్బని సమ్మయ్య, పోతరవేని అర్జున్, పోలు కనక రాజ్, డిష్ రాజు, బొజ్జ శ్రీను, జడిగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కంటి శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుచేసి కంటి శస్త్ర చికిత్సలు ప్రారంభించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం తెలిపారు. జిల్లాలో కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో నైపుణ్యం అనుభవం కలిగిన వైద్యులు చేసే శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ఆప్తమాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబిహా, డాక్టర్ సింధూర ఆధ్వర్యంలో 4 కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టారు. పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్, అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పోల్సాని సంపత్ రావు ల పిలుపు మేరకు అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వం నమోదు చేపట్టినట్లు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనజా, మటూరి లత, భాగ్యలక్ష్మి, ఎనగందుల సతీష్, చిట్టవేని సదయ్య, బూసారపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, మెండ శంకరయ్య, దేశెట్టి సాయి, సలిగంటి కొమురయ్య, శేకర్ మాస ర్, పోచంపల్లి ఈశ్వర్ తో పాటు తంగేడ రాజేశ్వర రావు, ఎలిగెడు మండ ల అధ్యక్షులు కొదాటి రమణ రావు, పట్టణ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ వద్ద కొనుగోలు కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఐటి మరియు ఇండస్ట్రీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి రైతులఅందరితో కలిసి నాయకులు మూల పురుషోత్తం రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు పురషోత్తం రెడ్డి మాట్లాడుతూ, భారత దేశంలో ఏ రాష్ట్రం చేయని విదంగా రైతులకు సన్న వడ్లకు క్వింటాలకు 500 రూ.ల బోనస్‌ను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరి తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకి, శ్రీను బాబు గార్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదే విదంగా రైతులందరికి ఈ సందర్బంగా స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసిన వడ్కాపూర్ ముదిరాజ్ సంఘం

**సూర్య జూలపల్లి**



పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్‌ను సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో శుక్రవారం వడ్కాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి సత్కరించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మండల అధ్యక్షులు జెట్టి సతీష్ మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలను అందించుటకు కృషి చేసి మండల మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్కాపూర్ ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కనకట్ల స్వామి, కోశాధికారి తీగల రమేష్, డైరెక్టర్ జెట్టి రాజయ్య పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ శుక్రవారం వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రగడ సానుభూతి వ్యక్తపరిచి, వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మృతులు సుందిళ్ల చంద్రయ్య, ఆవునూరి మల్లయ్య, సుందిళ్ల దుర్గయ్యల కుటుంబలను, ఇటీవల యాక్సిడెంట్‌లో దెబ్బతగిలి వైద్యం అనంతరం గ్రామంలోని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న కన్నం అంకయ్య ను పరామర్శించారు. గ్రామంలో మందల రాజిరెడ్డి మరణించగా వారి కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి పుష్పాంజలితో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను హత్య చేయడం అన్యాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పోలీసులతో కుమ్ముక్కై వారికి ఇన్ ఫార్మర్‌గా పనిచేస్తున్నాడని పంచాయతీ కార్యదర్శి రమేష్ ను గొడ్డలితో నరికి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇది అన్యాయమైన చర్య అంటూ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల సందీప్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సందీప్ విలేకరులతో మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి నష్టపరిహారం గా కోటి రూపాయలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంలో రాష్ట్రం లోని పంచాయతీ కార్య దర్శులకు రక్షణ కరువైందని, తరచు దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మరియు అటవీ ప్రాంతాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం భద్రత కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

## -24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి

## -రామగిరి, మంథని మండలాలలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీహ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని , రామగిరి మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామం, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసీల్దార్ బోర్కర్. రామచందర్ రావు, మంథని ఏడీఏం అంజలి, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,ఏఈఓ. గుడికందుల. అరవింద్, ఐకేపీ ఏపీఎం గొట్టె స్వరూప సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

**సూర్య, చిగురు మామిడి**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురు మామిడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి



చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు రోడ్డు ప్రమాద లపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకో వడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, చిగురు మామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

## - ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కు పట్టం కట్టారు - ఆరోగ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతాం.

## - రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, గంభీరావుపేట**

గత ప్రభుత్వం పాటించిన ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని, 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు.గురువారం రాత్రి మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్రలో పూర్తిగా విఫలమైందని అన్నారు. అనుభవము ఉంటే సలహాలు సూచనలు ఇవ్వాలి తప్ప దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. అధికారం వచ్చి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నామని, ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఏడాదిలో కోటి 20 లక్షల టికెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం వాళ్లకు జీరో బిల్లు ఇస్తున్నామని 500 కే గ్యాస్ సిలిండర్ రాజీవ్ ఆరోగ్యశ్రీలో పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని రైతులకు ఏకకా



లంలో 2 లక్షల వరకు రుణమాఫీ,సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనసు ఇస్తున్నామని 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినమని నెలకు సగటున 10వేల చొప్పున 50వేల ఉద్యోగాలు ఇచ్చామని ఇన్ని చేస్తూ ముందుకు పోతున్నామని ఇన్ని సంక్షేమ పథకాలు ప్రతిపక్షాలకు కనబడటం లేదా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని అవరోధాలు సృష్టించిన చిత్తశుద్ధితో గ్రూప్ పరీక్షలు నిర్వహించామని అస్తవ్యస్తంగా మారిన ఆర్థిక పరమైన పాలనలు గాడిలో పెడుతున్నామని అన్నారు.ఇచ్చిన హామీల అమలుకు వెనుకాడమని ఉద్యోగ అవకాశాలు నైపుణ్యం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనవసరంగా అధికారులపై దాడులు చేస్తున్నారని కళ్ళు తెరిచి సహకరించండి సలహాలు ఇవ్వండి స్వీకరిస్తామని ప్రజాస్వామిక దేశంలో నిరసనలు చెయ్యొచ్చుగాని దాడులు చెయ్యడం మానుకోవాలని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు వాక్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీ టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి గ్రంథలయం చైర్మన్ అన్నయ్య గౌడ్ పీసీసీ కార్యవర్గ సభ్యుడు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- రైటర్డ్ ఉద్యోగి పర్వాతనేని మాధవరావుకు నివాళులు**

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మామ లింగన్నపేట గ్రామానికి చెందిన పర్వాతనేని మాధవరావు ఇటీవల మరణించగా అయన దశ దిన కర్మకు మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై మాధవరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అయన కుటుంబాన్ని పరామర్శించారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య, గొల్లపల్లి**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ఆదేశించారు. శుకవారం గొల్లపెల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ %ం% జూనియర్ (బాలికల) కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి భోజనం. అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నా భోజనం చేశారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు సరుకులు బియ్యాన్ని అందించాలని ఆదేశించారు. వ్లారి వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ , బి సి వెల్ఫేర్ అధికారి సాయి బాబా, ఎమ్మార్వో వరదన్ , ఎంపీడీవో , మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వరంతో బాలుడు మృతి

**సూర్య, మేడిపల్లి/భీమారం**



మండల కేంద్రానికి చెందిన 13ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన భీమారం గ్రామంలో విషాదాన్ని నింపింది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ముంజ రిషి13 అనే బాలుడు గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతు హైదారాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రోజు మృతి చెందాడు. బాలుని తల్లిదండ్రులు ముంజ జలంధర్, శిరీష శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# శతాధిక వృద్ధురాలు మృతి

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని కొండన్నపల్లి గ్రామానికి చెందిన విలాసాగరం లస్మవ్వ అనే శతాధిక వృద్ధురాలు శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలు 110 సంవత్సరాలు ఉండగా ఒక్క కుమారుడు,ముగ్గురు కూతుళ్ళు వున్నారు. 110 ఏళ్ల వయసులో కూడా ఇప్పటి వరకు ఆమె పనులు ఆమె చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఇతరుల మీద ఆధారపడకుండా మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడిపిందన్నారు. ఈ గ్రామంలో 100 సంవత్సరాల దాటిన ఈమె సమకా లికులు ఇంకా ఇద్దరు వుండటం గమనార్హం ఈమె శైవ భక్తురాలు కావటం చేత సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

# నిరంతర సేవా పరుడు సువర్ణ లక్ష్మణ్ రావు మృతి

**సూర్య, మంథని**



నిరంతర సేవపరునిగా, అందరితో కలుపుగోలుగా ఉండే సీతారామ సేవా సదన్ శాశ్వత గౌరవ అధ్యక్షుడు సువర్ణ లక్ష్మణరావు శుక్రవారం ఉదయం కన్నుమూశారు. మంథనిలో 2001 సంవత్సరంలో స్థాపించిన శ్రీ సీతారామ సేవా సదన్ కు 17 సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా సేవలు అందించారు. గతంలో వెటర్నరీ డాక్టర్ గా, మంథని బిడిఓ గా పని చేసిన లక్ష్మణరావు అందరితో కలువు కోలుగా ఉండేవారని, 15 సంవత్సరాలు స్థానిక శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షునిగా సేవలందించి మా అందరికీ ఆదర్శప్రాయుడయ్యారని ప్రస్తుత అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కర్నె హరిబాబు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మరణం తీరని లోటని సీతారామ సేవా సదన్ నిర్వాహకులు కేవీఎల్ ఎన్ హరిబాబు, కొల్లారపు శ్రీనివాస్, దుద్దిళ్ల గణపతి, పల్లి ప్రహ్లాద్, మహావాది విశ్వనాథం అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలి

## - పుట్టిన పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలి - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి గర్భిణిలను మొదటి త్రైమాసికంలో నమోదు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖాన లోని వైద్యాధికారులకు వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భవతుల నమోదు కార్యక్రమం 100% నమోదు చేయాలని, అందరికీ టీ డి వ్యాక్సిన్ వేయాలని, నాలుగు ఏ ఎన్ సీ చెకప్ లు చేయించి గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు డెలివరీలు ప్రోత్సహించవలనని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి, గర్భిణిలను మొదటి త్రైమాసికంలోని నమోదు చేసి, మొదటి నుండి వారికి సరైన మార్గదర్శనం చేస్తూ సేవలు అందించడం ద్వారా నమ్మకాన్ని చూరగొని, ప్రభుత్వ ఆసుపత్రులు, సేవలపై నమ్మకం పెంపొందించి, ప్రభు త్వ ఆసుపత్రిలో ప్రస వం అయ్యేలా చూడా లని తెలిపారు. వైద్య అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతివారం సమీక్షా సమావేశం నిర్వహించి గర్భవ





తుల నమోదు, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డెలివరీలు ఎన్ సి డి స్క్రీనింగ్ మొదలగునవి అన్ని పారామీటర్స్ లో సమీక్ష జరపవలెనని ఆదేశించారు. పుట్టిన పిల్లలందరికీ వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు వేయించవలెనని సూచించారు. అభా కార్డు జనరేషన్ చాలా తక్కువగా ఉందనీ, NCD స్క్రీనింగ్ చేసేటప్పుడు, వ్యాది నిరోధక టీకాలు వేయు సమయంలో అభా కార్డు జనరేషన్ నమోదు చేయవలెనని ఆదేశించారు. పర్యవేక్షకులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆశ ఏఎన్ఎం లకు మార్గదర్శనం చేస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ, సేవలు పెంపొందిన్చాలని ఆదేశించారు. జాతీయ టీ.బి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిగ్రస్తున్ని, గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని, తొందరగా కోలుకునేలా చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమారు తెలిపారు. తెమడను టి.హబ్. వాహనం ద్వారా పంపించి పరీక్ష చేయించాలని సూచించవచ్చు అని తెలిపారు. వ్యాదిని నిరోధక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించుటకు, జిల్లాస్థాయి ప్రత్యేక వర్క్ షాప్ ఏర్పాటు చేసి, లాజిస్టిక్,వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా అమలు పరచడం జరుగుచున్నదని, జిల్లా వ్యాదినిరోధక అధికారి డా.ఎ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రీయ బాల సంరక్షణ కార్యక్రమం క్రింద జిల్లా లోనీ అన్ని ప్రభుత్వ, ఎడేడ్ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు, వైద్య పరిక్షలు నిర్వహిస్తూ చికిత్స అందించి అవసరమైతే ఉన్నత ఆసుపత్రులకు సిఫారసు చేయడం, కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలుపరుచుటకు వాహనాలు జి.పి. ఆర్. స్ సదుపాయం కలిగించి ట్రాక్ చేయడం జరుగుచున్నదని తెలిపారు. అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం ద్వారా, బి.పి. షుఘర్, క్యాన్సర్ మో. వ్యాదులలో బాద పడుచున్నవారిని తొందరగా గుర్తించుటకు గాను సర్వే నిర్వహించం, సరియైన చికిత్స అందేలా చూడటం,వాతావరణ మార్పులకు అనుగుణంగా జీవన విధానాల మార్పు గూర్చి ప్రజలకు అవగాహన్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, చైతన్య పరుచడం జరుగుచున్నది అని జిల్లా అసంక్రమిక వ్యాదుల నియత్రణ కార్యక్రమ అధికారి డా. అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యం ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డా.అర్చన, మాతా శిశు ఆరోగ్య కార్యక్రం జిల్లా అధికారి డా.యం.జైపాల్ రెడ్డి, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి తులసి రవీందర్, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకోవాలి

## - వ్యవసాయ పరిశోధన సంచాలకులు శ్రీనివాస్

**సూర్య-కథలాపూర్**




వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకోవాలని శుక్రవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ పంటల ప్రణాళికల రైతుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే యాసంగిలో రెట్కతులు ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదే విధంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసినట్లయితే రైతులకు లాభం ఉంటుందని, రైతులందరూ వరి కొయ్యలను తగలబెట్టకూడదని, రైతులందరూ నేల పరిరక్షణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని అధిక దిగుబడులు పొందాలని అన్నారు.ఆనంతరం మండల వ్యవసాయ అధికారి యోగిత గారు మాట్లాడుతూ రైతులందరూ శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని అన్నారు . గ్రామీణ వ్యవసాయం కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థులు, వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కో- ఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. మధుకర్ రావు, డా.డి.శ్రావణి,వ్యవసాయ కళాశాల, జిల్లెల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వెంకట్రావు, వ్యవసాయ అధికారి యోగిత, వ్యవసాయ విస్తరణ అధికారులు శేఖర్, మౌనిక, హరీష్ ,ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని సంగెం గ్రామంలో దుర్గాదేవి ఆలయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ఎం ఆర్ పి ఎస్ కమిటీ ఎన్నిక

**5సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఎం ఆర్ పి ఎస్ మండల నిర్మాణ కమిటీ ఇన్చార్జి, జగిత్యాల నియోజక వర్గం ఇన్చార్జి నక్క సతీష్ మాదిగ ఆద్వర్యంలో మహిళా సంఘం భవనంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్పీ జిల్లా ప్రెసిడెంట్ దుమాల గంగారాం మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రెసిడెంట్ సురుగు శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకొన్నటువంటి నిర్ణయాలలో భాగంగా నూతన మండల కమిటీ ఏర్పాటుచేసి రానున్న రోజులలో ఎం ఆర్ పి ఎస్‌ను బలోపేతం చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని మేడిపల్లి మండల పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. మండల ప్రెసిడెంట్‌గా చెప్యాల రాజేష్,గౌరవ ప్రెసిడెంట్‌గా దొనిపాల శంకర్,అధికార ప్రతినిధి గా చిట్యాల రాజేందర్,వైస్ ప్రెసిడెంట్‌గా పొందేటి సామ్యూల్,ప్రధాన కార్యదర్శిగా మఖిలీ సురేష్,సంయుక్త కార్యదర్శిగా దుమ్మ శ్రీనివాస్‌లను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్ పాల్గొన్నారు.

# ఏపీవో కోసం ఎదురుచూస్తున్న కుర్చీ

**సూర్య మల్లాపూర్**



ఏండ్లు తరబడి ఒకే మండలంలో విధులు నిర్వహించడం వల్ల కాబోలు ఆ అధికారి తీరు అంతా నా ఇష్టం అన్నట్లు కొనసాగు తుంది. వివరాల్లోకి వెళితే మండ లంలోని ఇజిఎస్ డిపార్ట్మెంట్ ఎపివో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట దాటిన విధుల్లోకి హాజరు కాలేదు. కాగా ఎంపిడివో కార్యాలయంలో సమగ్రసర్వేపై నిర్వహిస్తున్న డాక్యుమెంటరీ పనులను పరిశీలించడానికి వచ్చిన ఆర్డివోతో కూడా వచ్చిన అధికారులకు ఎపివో కోసం ఎదురు చూస్తున్న ఖాళీ కుర్చీ దర్శన మిచ్చింది. దీనిపై ఎంపిడివో ని ఎపివో రాలేరా అని అడగ్గా తనకి కూడా తెలియదని సిబ్బందితో ఫోన్ చేయించి ఎపివో ని వివరణ అడగారు. ఆలస్యం అయింది లీవ్‌లో లేను కాని వస్తున్నాని బదులిచ్చారు. ఇలా సమయా పాలన పాటంచకపోవడం మొదటిసారేం కాదు. అ అధికారి నిర్లక్ష్య వైఖరి పట్ల ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా అనుమానాలకు తావిస్తుంది.

# బిసి సమరభేరిని జయప్రదం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే బీసీల సమరభేరిని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ బీసీలపై వ్యతిరేక వైఖరిని కేంద్ర ప్రభుత్వం వీడాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య, రాజారామ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హరి కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, బీసీ మహిళా నాయకులు లక్ష్మీ, లత తదితరులు పాల్గొన్నారు.

# టెట్ దరఖాస్తుల గడువు పెంచాలి

## - జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**సూర్య, ఇల్లందకుంట**



రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తున్న టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) దరఖాస్తుల స్వీకరణ గడువును మరో పది రోజులపాటు పెంచాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇల్లందకుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వం టెట్ దరఖాస్తుల ఆన్లైన్ స్వీకరణ గడువు సమయంలో సుమారు నాలుగు రోజులపాటు సాంకేతిక కారణాలవల్ల అభ్యర్థులు పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకోలేకపో యారని దీనివల్ల టెట్ పరీక్ష పై ఆధారపడిన వారు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీరి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గడువు వ్యవధిని పెంచాలని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

# తీగలగుట్టపల్లిలో విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్‌కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ 1వ డివిజన్ తీగలగుట్టపల్లిలో విద్యుత్ ఉపకేంద్రం (సబ్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తీగల గుట్టపల్లిలో 13500 గృహ విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయని, ప్రస్తుతం ఇక్కడ ప్రాంతంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతిరోజు రెండు నుండి నాలుగు గంటల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులో తెలిపారు. ముఖ్యంగా లో ఓల్టేజి సమస్యతో ప్రజల విలువైన విద్యుత్ గృహోపకరణ వస్తువులు కాలిపోతున్నాయని, విద్యుత్ అంతరాయంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన నిర్మాణానికి భూమి విషయంలో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. తీగల గుట్టపల్లిలోని సర్వే నెంబర్ 120 లో 250 కె. ఎల్ వాటర్ ట్యాంక్ వద్ద ప్రభుత్వ భూమి ఉందని, ఆ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని, ఆ స్థలాన్ని నిర్మాణం కోసం గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖ కూడా విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి సిద్ధంగా ఉన్నందున తీగల గుట్ట ప్రజల విద్యుత్ సమస్య ను పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తహాశీల్దార్‌కు స్వర్ణకారుల వినతి

**సూర్య, హుజురాబాద్**



స్వర్ణకారుల జీవితాలకు ఇబ్బంది ఉండే వ్యాపార సంస్థలకు అనుమతులు ఇవ్వరాదని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ తహాశీల్దార్ కే. కనుకయ్యకు స్వర్ణకారులు వినతి పత్రం అందజేశారు. కొంత మంది బడా వ్యాపారవేత్తలు స్వర్ణకారుల కుటుంబాలను పొట్టగొట్టేం దుకు రకరకాల పేర్లతో దుకాణాలు ప్రారంభిస్తున్నారని, అసలే గిరాకీలు లేక ఇబ్బంది పడుతున్న తమకు ఇలాంటి దుకాణాలు వస్తే పూర్తిగా తిప్పలు తప్పవని అన్నారు. మున్సిపల్ అధికారులు గానీ రెవెన్యూ అధికారులు కానీ ఇలాంటి వాటికి అనుమతులు ఇవ్వరాదని వారు కోరారు. ఈ కార్యక్రమం లో స్వర్ణకారుల సంఘం నాయకులు మునిగంటి వెంకటేశ్వర్లు, బోజ్జ వేణు, కాసుల కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఆర్.ఐ నిహారిక బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) రెవెళ్లి నిహారికను శుక్రవారం బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈమెను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

## - 24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, మంథని**



రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అదేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఏడిఎం అంజలి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వకీల్ పల్లి గనిలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధిద్దాం

**- ఆర్జీ-2 జీఎం వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనిలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధిద్దామని ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన గనిని సందర్శించా రు. ఆయన ముందుగా గని పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలిం చి, 3 సిమ్ టాప్ సెక్షన్ లో 4వ సిమ్ లో నడుస్తున్న ఎల్.హెచ్.డి, కంటిన్యుస్ మైనర్ యొక్క బొగ్గు ఉత్పత్తి పై అధికారులతో సమీక్షించారు. ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా వకీల్ పల్లి గనికి వచ్చిన బి.వెంకటయ్య ను గని అధికారులు శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో గనికి కేటాయించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ సూత్రాలు పాటిస్తూ గనిలో ఒక చిన్న ప్రమాదం జరగకుండా బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, అడిషనల్ మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, మరియు డివైపిఎం శ్యామ్ ప్రసాద్ తదితరులున్నారు.

# మహిళా సాధికారత కోసమే వీ- హబ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా సాధికారత కోసమే వీ- హబ్ తోడ్పాటు అందిస్తుందని వీ హబ్ ప్రతినిధులు అన్నారు. కమాన్ పూర్ మండలం లో శుక్రవారం వీ-హబ్ సభ్యులు పర్యటించి మినరల్ వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ యూనిట్ ను పరిశీలించారు. మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న కుటీర పరిశ్రమలు వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితరులు అంశాల గురించి వారు తెలియజేశారు. జిల్లాలోని స్వశక్తి మహిళ సంఘాల కు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. అలాగే తాము అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లాలో మహిళా సాధికారిక దిశగా మన అంత పని చేయాలని కోరారు. పర్యటించిన వారిలో వీ హబ్ సభ్యులు ముఖ్య పోషకులు పళ్ళచోళ్ళ సీత, పోషకులు జహీర్ అఖ్తర్ షేక్, ముఖ్యం సంపాదకులు ఊహ సజ్జ సభ్యులు గురు ప్రసన్న, శ్రీరామ్, సాయిరాం, మచ్చ, డీఆర్ డీఏ పీ.డీ రవీందర్ , ఏపీఎం శాంతి శైలజా శాంతి పాల్గొన్నారు.

# నిరంతర సామాజిక సేవలో లయన్స్ క్లబ్

**- సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిరంతర సామాజిక సేవలో లయన్స్ క్లబ్ లు పనిచేస్తున్నాయని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ సంపత్ రావు ,జోన్ చైర్ పర్సన్ రాజేందర్‌లు అన్నారు. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను చేయవలసిన కార్యక్రమాల గురించి వారి ఆధ్వర్యంలో శుక్రవారం చర్చించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తూ, పేదవారికి సహాయం చేయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. సామాజిక సేవలలో పాల్గొనేవారు సంప్రదించాలని కోరారు.అలాగే నూతన సభ్యత్వ నమోదు ప్రారంభించగా గుండ శ్రీనివాస్, శ్రీపాద రావు, గొర్రె కొమురయ్య యాదవ్, బుదర్తి బుచ్చయ్య, ఆరెల్లి కొమురయ్య సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,డైరెక్టర్స్ గంట వెంకటరమణారెడ్డి, డా.శరణ్య మారుతి యాదవ్,పెద్దపల్లి లయన్స్ సూర సమ్మయ్య పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్.ఐ) రాజకట్ల స్రవంతి శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గౌతం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. దీంతో స్రవంతిని కమాన్ పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంకు జిల్లా కలెక్టర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ఆమె శుక్రవారం జాయినింగ్ లెటర్ ను తహసీల్దార్ వాసంతికి అందజేసి బాధ్యతలను స్వీకరించారు.

# సిగరెట్ తాగొద్దన్నందుకు ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**సూర్య, కోనరావుపేట**

సిగరెట్ తాగొద్దని తల్లిదండ్రులు మందలించినందుకు పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండ లం సుద్దాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన అలువాల శ్రీనివాస్, అంజవ్వ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా చిన్న కుమారుడు అలువాల వెంక టేష్ (16) స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా డు. గత కొన్ని రోజుల క్రితం వెంకటేష్ సిగరెట్ తాగుతున్నాడని తల్లిదం డ్రులు మందలించగా గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించా డు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. దీంతో అప్పటినుండి వెంకటేష్ తల్లిదండ్రులతో, స్నేహితులతో సరిగా మాట్లాడకుండా దిగాలుగా ఉంటున్నాడు. అదే విషయం మనసులో పెట్టుకొని గురువారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# ఎలబాక గ్రామాన్ని ఎస్సీ రిజర్వేషన్‌గా ప్రకటించాలి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఎలబాక గ్రామాన్ని ఎస్సీ రిజర్వేషన్‌గా ప్రకటించాలని ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పూట్ల దేవయ్య, కాశిపాక లూక, కొయ్యాడ జాన్‌లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# జిలెటిన్ స్టిక్స్ పేల్చివేత

## - ఇద్దరి అరెస్ట్

**సూర్య, కోనరావుపేట**

పంట పొలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జిలెటిన్ స్టిక్స్ పేల్చిన ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కోనరావుపేట మండలం ఎగ్లాసుపూర్ గ్రామంలో రైతు పంట పొలంలో ఉన్న బండరాయిలను తీసేందుకు, యాదాద్రి జిల్లాకు చెందిన శంకర్, గంగయ్యలు అనుమతులు లేని జిలెటిన్ స్టిక్స్ లతో పేల్చడంతో భారీ శబ్దాలకు గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో, సంఘటన స్థలానికి చేరుకొని శంకర్ గంగయ్యలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా మల్లారపు అరుణ్ కుమార్

**- సిపిఎం 3వ జిల్లా మహాసభల్లో ఎన్నిక**

**- హర్షం వ్యక్తం చేసిన సిపిఎం మండల కమిటీ**

**సూర్య, వీర్నపల్లి**

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) రాజన్న సిరిసిల్లా జిల్లా 3వ మహాసభల్లో వీర్నపల్లి మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్ ఎన్నికై రూమల్లారపు అరుణ్ కుమార్ ఎన్నిక పట్ల సిపిఎం మండల కమిటీ హార్షం వ్యక్తం చేస్తూ విప్లవఅభినందనలు తెలియజేశారు. గతం 15 సంవత్సరాలనుండి నమ్ముకున్నా సిద్ధాంతం కోసం నిలబడ్డాడని,మండలంలో కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నరాని అన్నారు. పోడు భూముల పోరాటంలో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్‌లు చేసిన కోర్టులా చుట్టూ తిప్పిన పోడు భూములు పోరాటంలో నిలబడి పోరాటం చేస్తున్నారని అన్నారు, ఇల్లు లేని నిరుపేదలను ఇల్లు ఇవ్వాలని పోరాటం చేశాడని గుర్తు చేశారు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడాని అన్నారు. మండలములో పేద ప్రజాల కోసం జిల్లా మహాసభల్లో నిర్ణయయించిన తీర్మానలపై ఉద్యమం చేస్తామని సిపిఎం మండలం కమిటి తరుపున తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా అరుణ్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్, రాజేల్లయ్య,మనోజ్ కుమార్, రాజు, దేవయ్య, రాజాం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

**- ఈఓ కె వినోద్ రెడ్డి**

**సూర్య, వేములవాడ**

రాజన్న ఆలయం లో రికార్డు అసిస్టె ంట్‌లుగా పనిచే యున్న పోతారం శ్రీనివాస్, వై శివ కుమార్, నీలి సుశీల్ కుమార్, తాళ్లపల్లి అజయ్ కుమార్‌లకు ఖాళీగా అయిన జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకురాలు పూజిత, సీనియర్ అసిస్టెం ట్ పురాణం వంశీ మోహన్‌లు ఉన్నారు.

# మాల-మాల ఉప కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య, గంభీరావుపేట**

మాల, మాల ఉప కులాల ఆత్మగౌరవసభను శనివారం విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాలల ఆత్మ గౌరవ సభ కర పత్రాలను ఆవిష్కరించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి ఫంక్షన్ హాలులో జరిగే సభకు జిల్లాలోని మాలలు మాలల ఉపకులాలకు చెందిన వారు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షుడు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పట్టణ అధ్యక్షుడు జంగా రాజేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి సన్నద్ధంకండి

## - డిసెంబర్ ఒకటి నుండి 5 వరకు జరిగే ప్రోగ్రామ్ లన్ని సక్సెస్ చేయాలి

## - బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం , ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో బిజెపి మానకొండూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుండి 5 జరిగే ప్రోగ్రామ్ ల గురించి మానకొండూరు



నియోజకవర్గం బిజెపి శ్రేణులతో విస్తృత చర్చ జరిపి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను నిరసిస్తూ డిసెంబర్ 1న మానకొండూరు నియోజకవర్గం లో నీ అన్ని మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభకు కూడా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టడానికి, ప్రజలకు అండగా నిలబడడానికి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషను అమలు చేసేవరకు బిజెపి విడిచిపెట్టదన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి , ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర , మాజీ సర్పంచ్ ఏలేటి చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, రాపాక ప్రవీణ్, నాయకులు లక్ష్మణాచారి, దొంగల రాములు, గడ్డం అరుణ్, తిరుపతిరెడ్డి , అబ్బని తిరుపతి, అంబటి తిరుపతి రాజు , నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఈద్గాహ్‌ను ఆనుకొని.. నిర్లక్ష్యంగా కందకం తవ్విన మున్సిపల్ అధికారులు

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని పురాతన ఈద్గా ను ఆనుకొని గురువారం రాత్రి మున్సిపల్ అధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులకు, ఈద్గా కు సంబంధించిన ముతవల్లిలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అశాస్త్రీయమైన పద్ధతిలో పొడవైన కందకాన్ని తవ్వారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు నాయకులు కలిసి మేయర్ సునీల్ రావు దృష్టికి, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల అనాలోచిత వైఖరి పై మండిపడ్డారు. తక్షణమే స్పందించిన మేయర్ సునీల్ రావు, పురాతన ఈద్గా వద్ద కందకం



తవ్వే పనులను నిలిపి వేయించారు శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి క్షేత్రస్థాయిలో పర్యటించి ఈద్గా వద్ద మున్సిపల్ అధికారులు తవ్విన కందకాన్ని పరిశీలించారు. పునాది రాళ్లు బయటపడేట్లు, నిర్లక్ష్యమైన పద్ధతిలో పొడువైన కందకం తవ్వడంతో ఈద్గా గోడ కూలిపోయే స్థితికి చేరుకుందని, ఇది ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందని, మున్సిపల్ కమిషనర్ దృష్టికి, ఎంఐఎం పార్టీ నాయకులు కార్పొరేటర్లు తీసుకెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ కందకాన్ని మూసివేయాలని అధికారులకు సూచించారు. ఈద్గాకు నష్టం జరిగినచో మరమ్మతులు చేపిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కార్పొరేటర్లు అఖీల్ ఫెరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్ దబీర్, మహమ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంకు లో డిపాజిట్ చేయండి... అత్యధిక వడ్డీ పొందండి

## -బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. లో డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని సెంటినరీ కాలనీ (రత్నాపూర్) బ్యాంక్ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ కోరారు. రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫిక్స్ డిపాజిట్ల పై వస్తున్న వడ్డీ శాతం గురించి అవగాహన ఆయన కలిపించారు. సీనియర్ సిటిజన్లకు 8.10 శాతం, 7.6 శాతం, వడ్డీ బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియ చేశారు. బ్యాంకు యందు లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాల పైన రూ.5000/- గ్రాముకు ఋణమును, గృహనిర్మాణ రుణం, కొనుగోలు కొరకు రుణం, విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర ఋణములు ఈ బ్యాంకు ద్వారా ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఖాతాదారులందరూ ఫోన్ పే గూగుల్ పే కే డి సి సి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. వినియోగదారులు బ్యాంకు సమయంలో ఈ సెల్ నెంబర్: 9121014904 కు ఫోన్ చేస్తే అన్ని వివరాలు అందించబడతాయి అన్నారు.



# గ్రామాల్లో ప్రజా పాలన విజయోత్సవాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి వడ్లకొండ అనిల్ కుమార్ కళాబృందం చే జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి, తనుగుల, వావిలాల గ్రామాలలో కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో వావిలాల గ్రామంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వానరాశి జాను, కళాబృందం సభ్యులు మహాదేవుని శ్రీధర్, ఆవునూరి కోమల, ఎర్ర సురేష్, ఎండి. నిజాముద్దీన్, రావుల తిరుపతి, రావుల సాయికుమార్, కొంకట తిరుపతి, ఎండి. ఆసియా, పోతరవేణి పద్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి స్పాట్ బిల్లులు చెల్లించండి

**సూర్య జగిత్యాల 02**

పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాలు దిద్ది రెండు సంవత్సరాలు గడుస్తున్నా రెండు స్పాట్ బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడంపై స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023, 2024 స్పాట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నందున ఈ సారి ఏప్రిల్ లో జరగబోయే 2025 ఎస్ ఎస్ సి స్పాట్ కార్యక్రమాన్ని బహిష్కరించనున్నట్లు వారు హెచ్చరించారు. గతంలో ఎస్ ఎస్ సి పరీక్ష పేపర్లు దిద్దిన వెంటనే చివరి రోజు రెమ్యూనరేషన్ క్యాష్ రూపంలో చెల్లించేవారని, కానీ చిన్న జిల్లాలు ఏర్పడినా కూడా ఇంత ఆలస్యం కావడం దేనికని ప్రశ్నించారు. ఇదే విషయమై పలు మార్లు జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించగా మా దగ్గర ఏమీ లేదని ఈ కుబేర్ లోనే పెండింగ్ లో ఉన్నాయని చెప్పడం సబబు కాదన్నారు. స్పాట్ కు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడానికి ముందుండే విద్యాశాఖాధికారులు రెమ్యునరేషన్ చెల్లింపులో మాత్రం చొరవ తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం హైదారాబాద్ లోని కాచిగూడ లోని ఎస్టీయు భవన్ లో రాష్ట్ర సంఘ అధ్యక్షులు పర్వత రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ లకు జగిత్యాల జిల్లా శాఖ వినతి పత్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అప్ గ్రేడ్ కాకముందు ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులు ఎస్జీటీ, భాషా పండితుల ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి డిఈఓ లేదా బిఈఓ ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన పండిత పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ గా అప్ గ్రేడ్ చేసి భాషా పండిత , పిఈటి లకు అందరికీ పదోన్నతులు కల్పించాలని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ ఉన్నారు.



# యాంటీ బయాటిక్స్ అతిగా వాడొద్దు

## - హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఎయంఆర్ )వీక్ క్యాంపెయిన్ పై 5 వ రోజులో భాగంగా గ్రామస్తులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్ లకి, పాఠశాల ఉపాధ్యాయులకి, ఆరోగ్య మహిళా కార్యకర్తలకి, ఆశకార్యకర్తలకి గ్రామంలోని యువజనులకి, ఉపాధి హామీ సిబ్బందికి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనవసర యాంటీ బయోటిక్స్ వాడొద్దని, యాంటీ బయోటిక్స్ అతిగా వినియోగించడం వల్ల కలిగే అనర్తాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యానిపుణులను సంప్రదించే మందులను వాడాలన్నారు. ప్రతి యేటా నవంబర్ 18 నుంచి 24 వ తేది వరకు ఈఎయంఆర్ క్యాంపెయిన్ లో యాంటీ బయోటిక్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గుణ్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా గ్రామస్తులకు వివరించారు. చలి తీవ్రతలు ఎక్కువ కావడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం వంటివి వస్తే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయి%శీ%చు కోవాలని సూచించారు. టిబి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, రమ ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

